# కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జియం



ఇల్లందు,ఎన్ 45న్యూస్- ఇల్లందు ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ కార్మికుల వారసుడికి జియం కార్యాలయం లో ఏరియా జియం వి.క్రిష్ణయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి లో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బాధ్యతగా పనిచేయాలని అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఉన్నత స్థనాలకు ఎదగాలన్నారు. సింగరేణి లో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను మరియు కుటుంబాన్ని పోషించాలని అన్నారు. రామగుండం-1 ఏరియా భూగర్భ గని లో పనిచేయుటకు నియామక ఉత్తర్వులు అందజేశామని తెలిపారు.కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు యాదగిరి, గుర్తింపు సంఘం నుండి యన్. లచ్చిరాం, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.